# Tara Government College Sangareddy

*(Autonomous)*

*Paper clippings 2023*

ఈనాడు
epaper.eenadu.net

**ఉద్యోగ మేళా.. 87 మంది హాజరు**

**సంగారెడ్డి టౌన్:** అభ్యర్థులు ప్రతిభ చాటి అవకాశాలు దక్కించుకోవాలని చైతన్య విద్యా సంస్థల జోనల్ అకడమిక్ సమన్వయకర్త మురళీకృష్ణ సూచించారు. మంగళవారం టీఎస్‌కేసీ, చైతన్య కళాశాల ఆధ్వర్యంలో ఉద్యోగ మేళాకు 87 మంది హాజరవగా ప్రతిభచాటిన వారికి అవకాశాలు కల్పించనున్నారు.

Date : 11/01/2023 EditionName : TELAN( SANGAREDDY ) PageNo : 03

ఈనాడు
epaper.eenadu.net

**'తారా' కళాశాలలో పరాక్రమ దివస్.. సంగారెడ్డి టౌన్:** సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పరాక్రమ దివస్‌ను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 24/01/2023 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 03

సాక్షి

# సుభాష్ చంద్రబోస్ జయంతి



న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతిలో పాల్గొన్న ప్రిన్సిపాల్

**జిన్నారం(పటాన్‌చెరు):** బొల్లారం మున్సిపల్ పరిధిలో కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు వరప్రసాద్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నర్సింగ్‌రావు, అర్జున్, నవీన్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. గుమ్మడిదలలో జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, సర్పంచ్ నర్సింహ్మారెడ్డి నివాళులర్పించారు.

**కొండాపూర్(సంగారెడ్డి):** బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ రాజేశ్వరరావు దేశ్‌పాండే, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, శివగంగుల నాగరాజు, మందుల నాగరాజు, కసిని వాసు, దోమల విజయకుమార్, సందీప్ కుమార్ నివాళులర్పించారు.

**తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల** ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌లు, హోప్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడారు. డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పద్మజ, డాక్టర్ వెంకటేశం పాల్గొన్నారు.



నారాయణఖేడ్: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

**న్యాల్‌కల్(జహీరాబాద్):** భజరంగ్‌దళ్, ఏబీవీపీ, వివేకానంద యూత్, జనహిత ఏకోపాధ్యాయ పాఠశాల గ్రామంలోని ప్రధాన చౌరస్తా వద్ద నేతాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లులర్పించారు.

**నారాయణఖేడ్:** ఏబీవీపీ ఆధ్వర్యంలో 1,200మంది విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేతబూని ర్యాలీ నిర్వహించారు. సంఘం శివాజీ జోనల్ ఇన్‌చార్జ్ అమూల్‌రావు, అనిల్, రాజు, పాల్గొన్నారు.

ఖేడ్‌లో పార్లమెంట్ కన్వీనర్ రవికుమార్ గౌడ్, ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, మారుతిరెడ్డి, పత్తిరి రామకృష్ణ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

Date: 24/01/2023, Edition: Sangareddy, Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# కొనసాగుతున్న 'కంటి వెలుగు'

**న్యాల్‌కల్(జహీరాబాద్):** వివిధ గ్రామాల్లో కంటి వెలుగు కొనసాగుతుంది. మంగళవారం న్యాల్‌కల్, గణేష్‌పూర్, రుక్మాపూర్‌లో కంటి పరీక్షలు చేశారు.

**జహీరాబాద్:** కంటి వెలుగు శిబిరాన్ని అదనపు కలెక్టర్ రాజర్షిషా సందర్శించారు. కేంద్రాలకు వచ్చే వారిని కంటి పరీక్షల తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని హోతి, మొగుడంపల్లి కేంద్రాలను సందర్శించారు.

**జోగిపేట(అందోల్):** కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సూచించారు. జోగిపేటలోని రెండో వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కమిషనర్ రవిబాబు పాల్గొన్నారు.

**జహీరాబాద్:** కంటి పరీక్షలు చేయించుకొని, కంటి చూపును మెరుగు పర్చుకోవాలని ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ ఎస్.పెంటారెడ్డి, జెడ్పీటీసీ అరుణ, మండల బీఆర్ఎస్ నాయకులు విజయ్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, సంజీవరెడ్డి, బి.సురేష్, శంకర్‌నాయక్, హబ్సిరాజు, గోపాల్, ఈశ్వర్‌రెడ్డి, రూప్‌సింగ్, ఉమేష్, శేకర్, సంజీవ్, హైదర్‌పటేల్, ఓంకార్, షకీల్, తుకారం, సీతారాంరెడ్డి, కేషునాయక్, రామ్‌శెట్టి, బాల్‌రాజ్, గోవర్ధన్‌రెడ్డి, మధు, డాక్టర్ సీతారామరాజు పాల్గొన్నారు.



**జోగిపేట(అందోల్): శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

**కొండాపూర్(సంగారెడ్డి):** తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంటి వెలుగు నిర్వహించారు. విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 24 నుంచి నాలుగు రోజుల పాటు విద్యార్థులకు కంటి పరీక్షలు చేయిస్తామన్నారు.

**మునిపల్లి(అందోల్):** మునిపల్లిలో సర్పంచ్ రమేశ్ కంటి వెలుగు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజా శివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్, మాజీ ఎంపీపీ చంద్రయ్యతో బీఆర్ఎస్ యువత మండల అధ్యక్షుడు అనంద్ పాల్గొన్నారు.

Date: 25/01/2023, Edition: Sangareddy, Page: 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# బాలికా విద్యతో ఉజ్వల భవిత

**సంగారెడ్డి మున్సిపాలిటీ, న్యూస్‌టుడే:** బాలికలకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జిల్లా బాలల సంరక్షణాధికారి రత్నం అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి జడ్పీ పాఠశాలలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు అండగా అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. సీడబ్ల్యూసీ సభ్యులు వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, చైల్డ్‌లైన్ సమన్వయకర్త ముజీబ్, కౌన్సెలర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి టౌన్:** బాలికలను చదువులో ప్రోత్సహిస్తేనే ప్రగతి సాధ్యమని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో బాలికా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

Date : 25/01/2023 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 01

సాక్షి

# బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ తెలిపారు. మంగళవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, హోప్‌ల ఆధ్వర్యంలో జాతీయ బాలికాదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశం పురాతన కాలం నుంచి స్త్రీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పుణ్యభూమి అని వాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశం, డా పద్మజ, డా అభిజిత్, డా సిద్దులు, డా జగదీశ్వర్, శివదీప్తి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

Date: 25/01/2023, Edition: Sangareddy, Page: 9
Source : https://epaper.sakshi.com/

సాక్షి



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్లు రాజర్షిషా, వీరారెడ్డి

# ఓటుతో ప్రజాస్వామ్య పరిరక్షణ

## కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి టౌన్:** ఓటుతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. నిర్భయంగా ఓటు వేసే హక్కు ప్రతి పౌరునికి ఉందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఎన్నో సంస్కరణలు వచ్చాయని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటుతోనే భవిష్యత్ ముడిపడి ఉందన్నారు. గతంలో ఓటరుగా నమోదు కావాలంటే చాలా సమయం పట్టేదని, ఇప్పుడు ఆన్‌లైన్ ద్వారా సులువైందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారిని అభినందించారు. కలెక్టర్ మొదలు గుమస్తా వరకు, రిక్షా కార్మికుల నుంచి ఉన్నత వ్యాపారస్తుల వరకు, రైతులు మొదలు కూలీల వరకు నేను ఓటేస్తున్నాను.. మీరు ఓటు వేయండి అంటూ సందేశాన్ని తెలియజేస్తూ తీసిన వీడియో చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. నూతన ఓటర్లకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. సీనియర్ ఓటర్లను కొంతమందిని శాలువా, పూలదండలతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు, ఉత్తమ సేవలందించిన బీఎల్వోలు, తహసీల్దార్లు, ఐసీడీఎస్ సూపర్వైజర్లకు ప్రశంసపత్రాలను అందజేశారు. అంతకుముందు పట్టణంలోని రిలయన్స్ సూపర్ మార్కెట్ నుంచి కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని అదనపు కలెక్టర్లు రాజర్షిషా, వీరారెడ్డి, అదనపు ఎస్పీ ఉషావిశ్వనాథ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీఎస్పీ రవీందర్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి నగేశ్, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో కొత్త ఓటర్లు, విద్యార్థినులు

Date: 26/01/2023, Edition: Sangareddy(Sangareddy District ), Page: 9
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net

## రాష్ట్ర యూత్ పార్లమెంట్‌కు ఇద్దరి ఎంపిక



రంజిత్‌రెడ్డి



మంజునాథ

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జి. రంజిత్ రెడ్డి, మంజునాథ రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 4న వర్చువల్ విధానంలో పాల్గొననున్నట్లు వివరించారు.

నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ
ల్లాలు ప్రకారం అర్హులైన ఉపాధ్యాయులు

Date : 29/01/2023
EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 01

మన తెలంగాణ
అక్షరం పాఠక్ గా ఇది ప్రజల పక్షం

# 2023 చిరు ధాన్యాల సంవత్సరంగా ప్రకటన



**మన తెలంగాణ/సంగారెడ్డి బ్యూరో:** చిరు ధాన్యాల వినియోగంపై అందరు అవగాహన కలిగి ఉండాలని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నైబర్ హుడ్ యేత్ పార్లమెంట్ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ యువజన జిల్లా అధికారి రంజిత్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా ప్రకటించారన్నారు. చిరు ధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు. యువత చిరు ధాన్యాల వాడకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవకశ్యత ఉందన్నారు. కౌన్సిల్ ఫర్ ఎర్త్ లీడర్ షిప్ అండర్ సస్టేనబిలిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జి 20 సమావేశానికి భారత దేశం అతిత్యం ఇవ్వడం మనకు గర్వ కారణమని అన్నారు. అందరు ఆధునీకరణ పేరుతో పర్యావరణ పరిరక్షణ మరిచారన్నారు. ప్రకృతికి దగ్గరగా జీవించాలని సూచించారు. డిడిఎస్ శాస్త్రవేత్త రమేష్ మాట్లాడుతూ చిరుధాన్యాల విస్తీర్ణం తగ్గడానికి కారణాలు సాగు విధానం చిరు ధాన్యాల ఉపయోగాలు పోషకాలు విలువ జోడింపు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి రాంచందర్‌రావు, తారా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రవీణ, సుబేదార్ మేనేజర్ సురేంద్ర గురన్, నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమ అధికారి జి. కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీష్, శివదీప్తి, అభిజిత్, సిద్దులు, సిడబ్లుసి సభ్యులు వెంకటేశం, వాలంటీర్‌లు అనిల్‌రెడ్డి, సాయిరాం, అజయ్ తదితరులున్నారు.

Date: 03/02/2023, Edition: Sangareddy, Page: 1
Source : https://epaper.manatelangana.news/

ఆంధ్రప్రభ

# చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి, ఫిబ్రవరి 2 (ప్రభన్యూస్): చిరు ధాన్యాల వినియోగం పై అందరూ అవగాహన కలిగి ఉండ లాని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నెహ్రూయువకేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 2023 సంవత్స రాన్ని అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని పేర్కొన్నారు. చిరు ధాన్యాల వినియోగం ద్వారా ఆరోగ్యం బాగుంటుందన్నారు. యువత చిరు ధాన్యాల వాడకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కౌన్సిల్ ఫర్ ఎర్త్ లీడర్ షిప్ అండ్ సస్టేనబిలిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నక్క సాయి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జీ20 సమావేశానికి భారత దేశం అథిత్యం ఇవ్వడం మనకు గర్వకారణమని అన్నారు. అందరూ ఆధునికీకరణ పేరుతో పర్యావరణ పరిరక్షణ మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతికి దగ్గరగా జీవించాలని సూచించారు. డీడీఎస్ సైంటిస్ట్ రమేష్ మాట్లాడుతూ చిరు ధాన్యాలకు ప్రాచ్యుర్యం పెంచడంలో ముందంజలో ఉండడం భారత్ కు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. చిరు ధాన్యాల ప్రాముఖ్యత, చిరు ధాన్యాల విస్తీర్ణం తగ్గడానికి కారణాలు, సాగు విధానం, చిరు ధాన్యాల ఉపయోగాలు, పోషకాలు, విలువ జోడింపు గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి రావు చందర్ రావు, తారా కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, సుబేదార్ మేజర్ సురేంద్ర గురన్, నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమ అధికారి జీ. కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీష్, శివా దీప్తి, అభిజిత్, సిద్దులు, సీడబ్ల్యూసీ స భ్యులు వెంకటేశం, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు అనిల్ రెడ్డి, సాయిరాం, అజయ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఆడిటోరియంలో సుబేదార్ మేజర్ సురేంద్ర గురన్‌ను సన్మానిస్తున్న తారా కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ

Date: 03/02/2023, Edition: Medak, Page: 10
Source : https://epaper.prabhanews.com/

ఈనాడు
epaper.eenadu.net

# 'తారా' ప్రిన్సిపల్‌గా రత్న ప్రసాద్

సంగారెడ్డి టౌన్: స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డా. కె. ఎస్. ఎస్ రత్నప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్ తీసుకుని రావడానికి సమష్టిగా కృషి చేస్తాము

**PUBLIC NO**

It is hereby informed to the General
namely **Mudda Varun Kumar**, S/o. Mudda
4-1-1/8/48, Gurunagar Colony, Sadasivpet
is intending to purchase RCC House bea
**3-8-2/b** built on Open Plot No's **1, 2, 5 & 6**
**& 509** admeasuring to an extent of **2000.0**
**Sq.Meters** situated at Sadasivpet, Sangare
its present owner namely **Mohammed S**
Mohd. Yousuf Subhani, R/o. H.No. 12-2-
Bank, Mehdipatnam, Asif Nagar, Humayu
T.S. by way of Regd. Sale Deed vide Doc.
on 10-09-1985 and 9936/2018, dated o
Sadasivpet, Sangareddy (Dist) and buil
Complex and the above mentioned vend
agreement of sale with my client and execu
in the respect of above mentioned prope
receiving part sale consideration on 18-04-
Any person have any right, title or inter
above said land may approach me with c
within **(07) days** of this notice, otherwi
register the same and no objection will be

Sd/- **Y.NAGARAJ,**

Date : 02/03/2023 EditionName : TELANGANA( SANGAREDDY )
PageNo : 03

epaper.eenadu.net




మాట్లాడుతున్న రామచంద్రారావు, వేదికపై ప్రవీణ, రంజిత్‌రెడ్డి, సాయిభాస్కర్, తదితరులు

## చూపులకు చిన్న..

# పోషకాల్లో మిన్న



## అవగాహన కల్పనకు ఎన్‌వైకే చర్చా వేదికలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

చిరుధాన్యాల్లో పోషకాలు మెండుగా ఉంటాయి. ఒకప్పుడు ఏ ఇంట చూసినా వీటికి కొరత ఉండేది కాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. కొనుగోలు చేసే వారు లేకపోవడంతో రైతులు సైతం వీటిని వదిలేసి వాణిజ్య పంటల సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. చిరుధాన్యాల వినియోగాన్ని తగ్గించడంతో ఆరోగ్యపరంగా సమస్యలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం మళ్లీ వీటివైపు దృష్టి సారించింది. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం ఇందులో భాగమే.

### సాగు పెంపే లక్ష్యం

ప్రస్తుత పరిస్థితుల్లో చిరుధాన్యాల సాగు పెంచేలా, వీటి వినియోగం పెరిగేలా చేయాలన్న లక్ష్యంతో నెహ్రూ యువకేంద్రం నడుంబిగించింది. అవగాహన కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తొలిసారిగా సంగారెడ్డి కలెక్టరేట్‌లో తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమన్వయంతో గురువారం యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీ 20 దేశాల సదస్సుకు భారత్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. చిరుధాన్యాల అంశాన్ని ప్రధానంగా తీసుకుని చర్చావేదిక నిర్వహించగా యువతను ఆలోచింపజేసేదిగా సాగింది. యువజన, క్రీడల శాఖ అధికారి రామచంద్రారావు, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, నెహ్రూ యువకేంద్రం అధికారి రంజిత్‌రెడ్డి, కౌన్సిల్ ఫర్ ఎర్త్ లీడర్‌షిప్ అండ్ సస్టేనబిలిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిబాస్కర్, డీడీఎస్ శాస్త్రవేత్త రమేశ్, తదితరులు పాల్గొని చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తాయో వివరించారు.



#### ఆసక్తికర చర్చ

యూత్ పార్లమెంట్‌లో భాగంగా జీ 20 సమావేశాలు, పర్యావరణ పరిరక్షణ, చిరుదాన్యాల ప్రాధాన్యతపై చర్చించారు. ప్రతిపక్షాలు, పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలపై జరిగిన చర్చలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. కొందరు విద్యార్థులు పాలకపక్షాన్ని సమర్థించగా మరికొందరు ప్రభుత్వ విధానాలు వ్యతిరేకించారు. ఇరుపక్షాల తమ వాదనలతో ఎవరికి వారు తామే పైచేయి సాధించేందుకు పోటీపడ్డారు. ప్రస్తుత రాజకీయాలపై వాడీవేడీ చర్చలతో పార్లమెంటు సమావేశాలను తలపించారు.

### జిల్లాల వారీగా కార్యాచరణ

యూత్ పార్లమెంట్‌లో భాగంగా చిరుధాన్యాల వినియోగంతో కలిగే ప్రయోజనాలపై యువతలో అవగాహన పెంపొందించనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మెదక్, సిద్దిపేటలోనూ నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేశారు. డిగ్రీ స్థాయి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించారు. చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని గుర్తించేలా చర్చా వేదికలకు రూపకల్పన చేశారు. జిల్లా కేంద్రాల్లో జరిగే చర్చావేదికలో పాల్గొనే విద్యార్థులందరికీ ధ్రువపత్రాలు సైతం అందించనున్నారు. యూత్ పార్లమెంట్‌లో చర్చించిన అంశాలను తమ గ్రామ స్థాయిలో చర్చకు వచ్చేలా చూడాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్నారు.



సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

#### యువతలో చైతన్యంతోనే మార్పు: రంజిత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా నెహ్రూ యువకేంద్ర అధికారి

ఏదైనా మార్పు రావాలంటే యువతతోనే సాధ్యం. ఇదే ఉద్దేశంతో చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని యువతకు అవగాహన కల్పిస్తాం. ప్రస్తుత యాంత్రిక జీవనంలో ఆహారం విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి. పంటల సాగులో చిరుధాన్యాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పంట ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది.

(c) eenadu

Date : 03/02/2023 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 02

epaper.eenadu.net



మాట్లాడుతున్న రామచంద్రారావు, వేదికపై ప్రవీణ, రంజిత్‌రెడ్డి, సాయిభాస్కర్, తదితరులు

## చూపులకు చిన్న..

# పోషకాల్లో మిన్న



## అవగాహన కల్పనకు ఎన్‌వైకే చర్చా వేదికలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

చిరుధాన్యాల్లో పోషకాలు మెండుగా ఉంటాయి. ఒకప్పుడు ఏ ఇంట చూసినా వీటికి కొరత ఉండేది కాదు. ఇప్పుడా పరిస్థితి లేదు. కొనుగోలు చేసే వారు లేకపోవడంతో రైతులు సైతం వీటిని వదిలేసి వాణిజ్య పంటల సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. చిరుధాన్యాల వినియోగాన్ని తగ్గించడంతో ఆరోగ్యపరంగా సమస్యలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం మళ్లీ వీటివైపు దృష్టి సారించింది. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం ఇందులో భాగమే.

### సాగు పెంపే లక్ష్యం

ప్రస్తుత పరిస్థితుల్లో చిరుధాన్యాల సాగు పెంచేలా, వీటి వినియోగం పెరిగేలా చేయాలన్న లక్ష్యంతో నెహ్రూ యువకేంద్రం నడుంబిగించింది. అవగాహన కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తొలిసారిగా సంగారెడ్డి కలెక్టరేట్‌లో తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమన్వయంతో గురువారం యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జీ 20 దేశాల సదస్సుకు భారత్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ కార్యక్రమం ఏర్పాటుచేశారు. చిరుధాన్యాల అంశాన్ని ప్రధానంగా తీసుకుని చర్చావేదిక నిర్వహించగా యువతను ఆలోచింపజేసేదిగా సాగింది. యువజన, క్రీడల శాఖ అధికారి రామచంద్రారావు, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, నెహ్రూ యువకేంద్రం అధికారి రంజిత్‌రెడ్డి, కౌన్సిల్ ఫర్ ఎర్త్ లీడర్‌షిప్ అండ్ సస్టనేబులిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి భాస్కర్, డీడీఎస్ శాస్త్రవేత్త రమేశ్, తదితరులు పాల్గొని చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తాయో వివరించారు.

### ఆసక్తికర చర్చ

యూత్ పార్లమెంట్‌లో భాగంగా జీ 20 సమావేశాలు, పర్యావరణ పరిరక్షణ, చిరుదాన్యాల ప్రాధాన్యతపై చర్చించారు. ప్రతిపక్షాలు, పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలపై జరిగిన చర్చలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. కొందరు విద్యార్థులు పాలకపక్షాన్ని సమర్థించగా మరికొందరు ప్రభుత్వ విధానాలు వ్యతిరేకించారు. ఇరుపక్షాల తమ వాదనలతో ఎవరికి వారు తామే పైచేయి సాధించేందుకు పోటీపడ్డారు. ప్రస్తుత రాజకీయాలపై వాడీవేడీ చర్చలతో పార్లమెంటు సమావేశాలను తలపించారు.



### జిల్లాల వారీగా కార్యాచరణ

యూత్ పార్లమెంట్‌లో భాగంగా చిరుధాన్యాల వినియోగంతో కలిగే ప్రయోజనాలపై యువతలో అవగాహన పెంపొందించనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మెదక్, సిద్దిపేటలోనూ నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేశారు. డిగ్రీ స్థాయి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రణాళిక రూపొందించారు. చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని గుర్తించేలా చర్చా వేదికలకు రూపకల్పన చేశారు. జిల్లా కేంద్రాల్లో జరిగే చర్చావేదికలో పాల్గొనే విద్యార్థులందరికీ ధ్రువపత్రాలు సైతం అందించనున్నారు. యూత్ పార్లమెంట్‌లో చర్చించిన అంశాలను తమ గ్రామ స్థాయిలో చర్చకు వచ్చేలా చూడాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్నారు.



సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

### యువతలో చైతన్యంతోనే మార్పు: రంజిత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా నెహ్రూ యువకేంద్ర అధికారి

ఏదైనా మార్పు రావాలంటే యువతతోనే సాధ్యం. ఇదే ఉద్దేశంతో చిరుధాన్యాల ప్రాధాన్యాన్ని యువతకు అవగాహన కల్పిస్తాం. ప్రస్తుత యాంత్రిక జీవనంలో ఆహారం విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి. పంటల సాగులో చిరుధాన్యాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పంట ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది.

(c) eenadu

Date : 03/02/2023 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 02

సాక్షి

# చిరు ధాన్యాలపై అవగాహన ఉండాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

సంగారెడ్డి టౌన్: చిరు ధాన్యాల వినియోగంపై అందరికీ అవగాహన ఉండాలని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని పేర్కొన్నారు. యువత చిరు ధాన్యాల వాడకంపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అనంతరం కౌన్సిల్ ఫర్ ఎర్త్ లీడర్‌షిప్ అండ్ సస్టేనబిలిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నక్క సాయి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునికీకరణ పేరుతో పర్యావరణ పరిరక్షణను మరిచిపోతున్నారన్నారు. ప్రకృతికి దగ్గరగా జీవించాలని సూచించారు. డీడీఎస్ శాస్త్రవేత్త రమేశ్ మాట్లాడుతూ చిరు ధాన్యాలకు ప్రాచుర్యం పెంచడంలో ముందంజలో ఉండటం భారత్‌కు దక్కిన గౌరవం అన్నారు. చిరు ధాన్యాల ప్రాముఖ్యత, సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి రామచందర్ రావు, తారా కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, సుబేదార్ మేజర్ సురేంద్ర గురన్, నెహ్రూ యువకేంద్ర కార్యక్రమ అధికారి జి.కిరణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు జగదీశ్, శివాదీప్తి, అభిజిత్, సిద్ధులు, సీడబ్ల్యూసీ సభ్యులు వెంకటేశం, నెహ్రూ యువ కేంద్ర వలంటీర్లు అనిల్‌రెడ్డి, సాయిరాం, అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 03/02/2023, Edition: Sangareddy(Sangareddy District ), Page: 9
Source : https://epaper.sakshi.com/

# సాక్షి

## 'తారా'కు ప్రత్యేక గుర్తింపు

### గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి




మాట్లాడుతున్న నరహరిరెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఎంతో మంది పేద విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఘనత ఈ కళాశాలకు దక్కుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి అన్నారు. సోమవారం కళాశాలలో నిర్వహించిన స్టూడెంట్స్ సక్సెస్ మీట్, పేరెంట్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పీజీ ఎంట్రెన్స్, రిపబ్లిక్‌డే పరేడ్‌లో విద్యార్థులు పాల్గొని కళాశాలకు గుర్తింపు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. ఇక్కడ చదివి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న విద్యార్థుల కోసం స్టూడెంట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. కళాశాలలో చదివిన విద్యార్థులు కళాశాల అభివృద్ధికి తోడ్పాడాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 28/02/2023, Edition: Sangareddy (Sangareddy District ), Page: 7
Source : https://epaper.sakshi.com/

# ఈనాడు

epaper.eenadu.net

## లక్ష్య సాధనకు ప్రణాళిక అవసరం

సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే: ఉన్నత స్థానమే లక్ష్యంగా విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నరహరిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2018 నుంచి ఇప్పటివరకు అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానించేందుకు స్టూడెంట్స్ సక్సెస్ మీట్ పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తారా ప్రభుత్వ కళాశాల ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. రాష్ట్రంలో కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. క్రీడలు, ఆర్‌డీ పరేడ్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ శిబిరాల్లో విద్యార్థులు ప్రతిభ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన విద్యార్థుల్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశం, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Date : 28/02/2023 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 01

ఈనాడు
epaper.eenadu.net

## పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కేఎస్ఎస్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెగా క్లీన్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని ఆపాలని సూచించారు.

Date : 05/03/2023
EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 03

సాక్షి

సందర్భంగా ఆయిన పలువుసచ్చారు. కార్యక్రమం ఠమిశ తదితయిలు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో 'క్లీన్ ఇండియా'

**కొండాపూర్(సంగారెడ్డి):** జిల్లా కేంద్రంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం క్లీన్ ఇండియా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ తెలిపారు. పరిసరాల పరిశుభ్రపై విద్యార్థులకు అవగాహన కల్పించేదుకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం దెబ్బ తింటుందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ప్లాస్టిక్‌ను తొలగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.జగదీశ్వర్, డా.సిద్దులు, డా.వెంకటేశం, డా.పద్మజ, డా.అభిజిత్, శివదీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాల ఆవరణలో శుభ్రం చేస్తున్న విద్యార్థులు

Date: 05/03/2023, Edition: Sangareddy, Page: 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

## శ్రమదానం.. ప్రయాణ ప్రాంగణం పరిశుభ్రం

**సంగారెడ్డి టౌన్:** ఎన్ఎస్ఎస్ స్వచ్ఛతా ప్రణాళికలో భాగంగా తారా, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు గురువారం శ్రమదానం చేశారు. స్థానిక కొత్త, పాత ప్రయాణప్రాంగణాలు, కళాశాల ఆవరణ శుభ్రం చేయడంతో పాటు పిచ్చిమొక్కల్ని తొలగించారు. సేకరించిన చెత్తను సంచుల్లో నింపి డంపింగ్‌యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం) కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ సావిన్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ సమన్వయకర్త సంజయ్, తారా, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ప్రధానాచార్యులు కె.ఎస్.ఎస్ రత్న ప్రసాద్, హుమేరా సయీద్, ఎన్ఎస్ఎస్ అధికారులు, డిపో మేనేజర్ ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 17/03/2023 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 03

ఈనాడు
epaper.eenadu.net

## తారా కళాశాలలో పర్యటించనున్న త్రిసభ్య కమిటీ

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ త్రిసభ్య కమిటీ ఈ నెల 27, 28 తేదీల్లో సందర్శిస్తుందని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్న ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఐదు సంవత్సరాలకు ఓ సారి ఈ బృందం కళాశాలలను సందర్శిస్తుందని పేర్కొన్నారు.

Date : 27/03/2023 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 03

వార్త, ఆదివారం 5, మార్చి 2023



తారా డిగ్రీ కళాశాలలో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థుల దృశ్యం

# తారా డిగ్రి కళాశాలలో క్లీన్ ఇండియా

## -పరిసరాలను పరిశుభ్రం చేసిన విద్యార్థులు

**సంగారెడ్డి టౌన్, మార్చి 4, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రి కళాశాల (ఎ)లో శనివారం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలోని పరిసరాలను ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పరిశుభ్రం చేశారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాలన డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే జీవన విధానం సాధ్యమం అవుతుందని, పరిసరాలు పరిశుభ్రత బాధ్యత అందిరిపై ఉంటుందన్నారు. ప్లాస్టిక్ రహితంగా సమాజాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్ధులు, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ పద్మజ, డాక్టర్ అభిజిత్, శివదీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

Date: 05/03/2023, Edition: Hyderabad(Medak dist), Page: 3
Source : https://epaper.vaartha.com/

సాక్షి

## న్యాక్ త్రిసభ్య కమిటీ పర్యటన

కొండాపూర్(సంగారెడ్డి): ఈ నెల 27, 28తేదీలలో సంగారెడ్డి తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాక్ త్రిసభ్య కమిటీ బృందం పర్యటించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఉన్నత విద్య ప్రమాణాలను పెంపొందించుటకు ప్రతి ఐదు సంవత్సరాల కోసారి న్యాక్ త్రి సభ్య కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి గ్రేడ్‌లను నిర్ణయిస్తుందని తెలిపారు. సర్వహంగులతో కళాశాలను తీర్చిదిద్దడం జరిగిందని, కళాశాలకు న్యాక్ ఏ+ గ్రేడ్ లక్ష్యంతో ఉపాధ్యాయ బృందం పనిచేస్తుందని తెలిపారు.

Date: 27/03/2023, Edition: Sangareddy
Source : https://epaper.sakshi.co

సాక్షి

## తారా కళాశాలలో న్యాక్ బృందం



రికార్డులను పరిశీలిస్తున్న సభ్యులు

కొండాపూర్(సంగారెడ్డి): జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం రెండో రోజు కూడా సందర్శించింది. మంగళవారం తారా కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యాక్రమాల్లో భాగంగా తెలంగాణ బోనాలు, బతుకమ్మ. జానపద నృత్యాలు ప్రదర్శించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల పట్ల న్యాక్ త్రిసభ్య కమిటీ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ తెలిపారు. రెండో రోజు న్యాక్ త్రిసభ్య కమిటీ సభ్యులు కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సహ పాఠ్యాంశాలను పరిశీలించారు. కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, ఏకో క్లబ్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, ఐసీసీ, వాటర్ హార్వెస్టింగ్, వర్మీ కంపోస్ట్ ఏర్పాటు, జిమ్, స్పోర్ట్స్, ఆటలు వంటి సదుపాయాలను పరిశీలించి, రికార్డులనుయ తనిఖీ చేశారు. ఆర్వో వాటర్ ప్లాంట్, గ్రీన్ లైబ్రరీ, బొటానికల్ గార్డెన్లను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

: 29/03/2023, Edition: Sangareddy(Sangare
District ), Page: 7
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net

## తారా ప్రభుత్వ కళాశాలలో న్యాక్ బృందం పర్యటన

సంగారెడ్డి మున్సిపాలిటీ: తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం సోమవారం సందర్శించింది. బృందం చైర్‌పర్సన్ పద్మావతి, మెంబర్ కార్యదర్శి దుర్గా భవాని, సభ్యులు ఆచార్య మధు మంగల్‌పాల్, ఎల్‌పీ రామలింగం.. కళాశాలలోని సౌకర్యాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రసాద్, అధ్యాపకులతో మాట్లాడి బోధనా తీరును తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో వివిధ విభాగాల కృషిని అభినందించారు. విద్యార్థుల తోనూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బోధనా సిబ్బంది వినియోగిస్తున్న ఐసీటీ సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.

Date : 28/03/2023 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 01

epaper.eenadu.net

## 'తారా' విద్యార్థుల ఉత్సాహం



సంగారెడ్డి టౌన్: స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం న్యాక్ బృందం పరిశీలన కొనసాగింది. కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా విద్యార్థినులు బతుకమ్మ ఆటాపాటలతో అలరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రత్నప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 29/03/2023 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 03

ABN ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com

## 'తారా'లో ముగిసిన న్యాక్ బృందం పర్యటన



తారా డిగ్రీ కళాశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న న్యాక్ బృందం

సంగారెడ్డి అర్బన్, మార్చి 28: సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గురు సభ్యులతో కూడిన న్యాక్ బృందం పర్యటన మంగళవారంతో ముగిసింది. పర్యటనలో భాగంగా రెండో రోజు కళాశాలలోని ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, ఎకోక్లబ్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్, ఐసీసీ, వాటర్ హార్వెస్టర్, వర్మీ కంపోస్ట్ ఏర్పాటు, జిమ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతే కాకుండా విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్, గ్రీన్ లైబ్రరీ, బొటానికల్ గార్డెన్, రూసా గార్డెన్‌లను పరిశీలించారు. న్యాక్ పీర్ టీమ్ చైర్‌పర్సన్(పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం-తిరుపతి) ప్రొఫెసర్ దుర్గా భవానీ వీరమాచలనేని, మెంబర్ ఆఫ్ కోఆర్డినేటర్(డిపార్ట్‌మెంట్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్-పశ్చిమబెంగాల్) ప్రొఫెసర్ మధుమంగల్‌పాల్, మెంబర్(సౌరాష్ట్ర కాలేజీ-రిటైర్డ్ ప్రిన్సిపాల్ తమిళనాడు)డాక్టర్ రామలింగం కళాశాలలోని ఆయా విభాగాలను కలియ తిరిగి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

Date: 29/03/2023, Edition: Sangareddy District, Page: 7
Source : https://epaper.andhrajyothy.com

epaper.eenadu.net



శ్రమదానం చేస్తున్న వాలంటీర్లు

## విద్యార్థులకు సేవా దృక్పథం అవసరం

**సంగారెడ్డి గ్రామీణం:** గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవడంతో పాటు.. ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి జగదీశ్వర్ పేర్కొన్నారు. సంగారెడ్డి తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని దత్తత గ్రామాలు అంగడిపేట, కలబ్‌గూర్‌లో రెండు రోజులుగా ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతోంది. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ.. విద్యార్థులకు యోగాతో పాటు.. గ్రామంలో మొక్కల పెంపకం, ప్రజలకు వ్యాధులు, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఒక్కో గ్రామంలో 40 మంది చొప్పున విద్యార్థులు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి సిద్ధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

Date : 03/04/2023 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 03

epaper.eenadu.net

## ఎన్ఎస్ఎస్‌తో ప్రజల్లో చైతన్యం

**జహీరాబాద్:** ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా వివిధ అంశాలపై గ్రామస్తులకు చైతన్యం కల్గుతుందని అల్గోల్ సర్పంచి జ్యోతి పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆమె శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు రాంచంద్రం, నందుగౌడ్ పాల్గొన్నారు.

**సంగారెడ్డి గ్రామీణం:** సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శనివారం మండల పరిధిలోని కలబ్‌గూర్, అంగడిపేట గ్రామాల్లో శ్రమదానం నిర్వహించారు. వివిధ అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

Date : 02/04/2023 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 03

**సాక్షి**

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**సంగారెడ్డి టౌన్:** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ అన్నారు. డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం లో భాగంగా శనివారం రెండో రోజు అంగడిపేటలో కాశీ విశ్వేశ్వర ఆలయ ఆవరణంలో చెత్తా చెదారం తొలగించారు. ఉదయం సమయంలో యోగా నిర్వహించారు. విద్యార్థులు సేవ కార్యక్రమాలు అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్, సిద్ధులు సూచించారు. కార్యక్రమంలో లెక్చరర్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.



శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

Date: 02/04/2023, Edition: Sangareddy, Page: 9
Source : https://epaper.sakshi.com/

**ఈనాడు**
epaper.eenadu.net

## ఎన్ఎస్ఎస్ శిబిరాల పరిశీలన

**సంగారెడ్డి గ్రామీణం:** ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సాప అంశాలపై అవగాహన పెంచుకోవాలని సంగారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్నప్రసాద్ అన మండల పరిధి అంగడిపేట, కలబ్‌గూర్ గ్రామాల్లో ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాలను లించారు. అనంతరం అనంతరం శిబిరంలో దొడ్డి కొము జయంతిని నిర్వహించారు.

Date : 04/04/2023 EditionName :
TELANGANA( SANGAREDDY )
PageNo : 03

ఈనాడు
epaper.eenadu.net

[redacted]

ప్రసాద వితరణ చేశారు. పురపాలక కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్ దుర్గేష్, ఆర్టీసీ అధికారులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### సామాజిక సేవ అభినందనీయం

**సంగారెడ్డి అర్బన్:** విద్యార్థులు చదువుతోపాటు

## అవీ..ఇవీ..అన్నీ

సామాజిక సేవలో భాగస్వాములవడం అభినందనీయమని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డి మండలం అంగడిపేట, కల్పగూర్‌లో ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కల్పగూర్ ఉప సర్పంచి హైదరబోయిన అజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

[redacted]

Date : 07/04/2023 EditionName : TELANGANA( SANGAREDDY )
PageNo : 03

సాక్షి

# 'తారా'కు న్యాక్ ఏ ప్లస్

కొండాపూర్(సంగారెడ్డి): జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాష్ట్రంలోనే న్యాక్ ఏ+ గ్రేడ్ ఇచ్చారని ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ తెలిపారు. ఇటీవల న్యాక్ బృందం తారా కళాశాలను సందర్శించింది. ఈ సందర్భంగా కళాశాలలో అధ్యాపకులు టపాసులు పేలుస్తూ మిఠాయిలు పంచుకోవడంతో పాటు మహిళా అధ్యాపకులు నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తారా కళాశాల విద్యా ప్రమాణాలతో పాటు సహా ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ వంటి విభాగాల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలోనే తారా కళాశాల ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉన్నతంగా అందించడం, గ్రీన్ లైబ్రరీ, బొటానికల్ గార్డెన్, ఔషధ విలువలు కలిగిన ప్రత్యేక గార్డెన్‌లను ఏర్పాటు చేయడం, సమయానుకూలంగా వివిధ పద్ధతుల ద్వారా విద్యాభివృద్ధికి నిరంతరంగా కృషి చేసినందుకు 3.28 సీజీపీఏతో ఏ ప్లస్ గ్రేడ్‌తో రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందన్నారు.

Date: 12/04/2023, Edition: Sangareddy(Sangareddy District ), Page: 7
Source : https://epaper.sakshi.com/

ABN
ఆంధ్రజ్యోతి

# తారా డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ-ప్లస్ గ్రేడు

సంగారెడ్డి అర్బన్, ఏప్రిల్ 11: సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ-ప్లస్ గ్రేడు గుర్తింపు దక్కింది. గత నెల కళాశాలను ముగ్గురు సభ్యులతో కూడిన న్యాక్ బృందం సందర్శించగా.. మంగళవారం న్యాక్ ఫలితాలను విడుదల చేసింది. 3.28 సీజీపీఏతో ఏ+ గ్రేడుతో గుర్తింపు దక్కింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, అధ్యాపకులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ శర్మ, అధ్యాపకులు ప్రవీణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 12/04/2023, Edition: Sangareddy District, Page: 8
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు
epaper.eenadu.net

# తారా కు మెరుగు..

## సమష్టి కృషికి గుర్తింపు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మినీ విశ్వవిద్యాలయాన్ని తలపిస్తోంది. ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పటి నుంచి ఈ కళాశాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. ఇప్పటికీ స్వయం ప్రతిపత్తి కళాశాలగా కొనసాగుతోంది. ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు తారా కళాశాల క్లస్టర్‌లోనే ఉన్నాయి. డిగ్రీ, పీజీ కోర్సుల్లో కలిపి 3,299 మంది చదువుతున్నారు. పీజీ(పోస్టు గ్రాడ్యుయేషన్)లో అత్యధిక కోర్సులతో కళాశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉంది. తాజాగా న్యాక్‌లో మెరుగైన గ్రేడింగ్ సాధించిన నేపథ్యంలో కథనం.

### పెరగనున్న నిధులు

2013లో తారా కళాశాలకు న్యాక్ గ్రేడింగ్‌లో 'బీ' ప్లస్ వచ్చింది. తాజాగా మరోసారి న్యాక్ బృందం కళాశాలను సందర్శించింది. విద్యార్థులకు అందుతున్న బోధన తీరు, సదుపాయాలు, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, ఇతర అంశాలపై ఆరా తీసింది. సంతృప్తి చెందిన బృందం గతంకంటే మెరుగైన ర్యాకింగ్ ఇచ్చింది. రాష్ట్రంలో మూడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు మాత్రమే 'ఏ' ప్లస్ గ్రేడింగ్ ఇవ్వగా అందులో ఈ కళాశాలకు చోటు దక్కడం విశేషం. కళాశాలకు కేటాయించే నిధులు మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

### ఎలా సాధ్యమైందంటే

న్యాక్ బృందం పర్యటన ఉందన్న విషయం తెలియగానే ప్రిన్సిపల్, అధ్యాపకబృందం అప్రమత్తమైంది. కళాశాలలో వసతుల కల్పన అంశానికి ప్రాధాన్యం ఇచ్చారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో తరగతి గదులు చాలడంలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రూ.3.40 కోట్లు వెచ్చించి 12 అదనపు గదులు నిర్మించారు. మరో ఆరు గదుల నిర్మాణానికి రూ.1.12 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే అందుబాటులో ఉన్న పాత గదులకు మరమ్మతులు, రంగులు వేసే పనులు చకచకా పూర్తి చేశారు. ఇండోర్ స్టేడియం పనులు ఏళ్లుగా అసంపూర్తిగా ఉండగా రూ.27.50లక్షలతో పనులు చేపట్టి వినియోగంలోకి తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర నాలెడ్జి సెంటర్‌కు మూడేళ్ల కిందట శంకుస్థాపన చేశారు. పనులు పూర్తి చేయించారు. కళాశాల అభివృద్ధిలో దాతలు, పూర్వ విద్యార్థుల్ని భాగస్వాములుగా మార్చారు. ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రతిభ చాటేలా ప్రోత్సహించారు.




కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకుల ఉత్సాహం

| | |
|---|---|
| తారా కళాశాల ఏర్పాటు | 15.07.1977 |
| తరగతి గదులు | 36 |
| కోర్సులు | 41 |
| పీజీ కోర్సులు | 10 |
| ప్రయోగశాలలు | 20 |
| అధ్యాపకులు | 83 |
| డిగ్రీ విద్యార్థులు | 2,716 |
| పీజీ చదువుతున్న వారు | 583 |

### ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తాం



న్యాక్‌లో గ్రేడ్ సాధించడం ఆనందంగా ఉంది. సమష్టిగా ముందుకు సాగడం వల్లే ఇది సాధ్యమైంది. దాతలు, పూర్వ విద్యార్థులు సహకరించారు. కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ అన్ని విధాలుగా ప్రోత్సహించారు. ఇదే స్ఫూర్తితో ఇక మీదటా కళాశాల మరింత అభివృద్ధి చెందేలా ప్రయత్నిస్తాం.

- డా.కె.ఎస్.ఎస్ రత్నప్రసాద్, ప్రిన్సిపల్

eenadu
Date : 13/04/2023 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 02

ఈనాడు
epaper.eenadu.net

# న్యాక్ గ్రేడింగ్‌లో మెరిసిన 'తారా'




మహిళా అధ్యాపకుల నృత్యం

సంగారెడ్డి టౌన్: స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ గ్రేడింగ్‌లో ఏ ప్లస్ రావడంతో అధ్యాపకులు, విద్యార్థులు సంబరాలు నిర్వహించారు. మంగళవారం బాణాసంచా కాల్చుతూ మిఠాయిలు పంచుతూ ఆనందం పంచుకున్నారు. అధ్యాపకులు, విద్యార్థులు ఆనందంతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. కె.ఎస్.ఎస్ రత్నం ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలలో మెరుగైన సదుపాయాలు, నాణ్యమైన బోధనకు గుర్తింపు రావడం ఆనందంగా ఉందన్నారు. సమష్టిగా కృషి చేయడం వల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందుకూడా కొనసాగిస్తామని చెప్పారు.

Date : 12/04/2023 EditionName : TELANGANA( SANGAREDDY ) PageNo : 02

epaper.eenadu.net

## ఆర్థిక నేరాలపై అప్రమత్తత అవసరం

**సంగారెడ్డి టౌన్, న్యూస్‌టుడే:** ఆర్థిక నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, పోస్కో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరవాణులకు వచ్చే సందేశాలను చూసి యువత ఎక్కువగా మోసపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాలకు గురైన వారు 1930 నంబరుకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. కె.ఎస్.ఎస్ రత్నప్రసాద్, ఎస్సై నరేష్, షీటీమ్ ఎస్సై మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

Date : 26/04/2023 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 03

epaper.eenadu.net

## 'తారా' కళాశాలలో ఉద్యోగ మేళా నేడు

**సంగారెడ్డి టౌన్:** స్థానిక తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనె 3వ తేదీ ఉదయం 10 గంటలకు రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె.ఎస్.ఎస్ రత్నం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన వారికి ప్రైవేటు సంస్థలో ఉద్యోగావకాశాలు ఉంటాయని తెలిపారు. కళాశాలలో 2021, 2022, 2023లో బీఎస్సీ, ఎంఎస్సీ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులన్నారు.

Date : 03/05/2023 EditionName : TELANGANA ( SANGAREDDY ) PageNo : 01

## నేడు జాబ్‌మేళా

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రసాయనశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాన్విటా బయోటెక్నాలజీ ప్రైవైట్ లిమిటెడ్‌లో పని చేసేందుకు బీఎస్సీ, ఎంఎస్సీ మైక్రోబయోలాజీ, బయోటెక్నాలజీ, రసాయన శాస్త్రం ప్రధాన సబెక్టులు చదివిన విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులన్నారు. తారా కళాశాలలో 2021, 22, 23లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ప్రొడక్షన్ క్వాలిటీ అసురెన్స్‌గా పని చేసేందుకు ఈ జాబ్‌మేళా నిర్వహించనున్నారు. అభ్యర్థులు పూర్తి బయోడేటాతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఒరిజినల్ సర్టిఫికెట్‌లు, ఒక జిరాక్స్ సెట్‌తో తారా కళాశాలలోని సెమినార్ హాల్లో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9490932161, 9490017911ను సంప్రదించాలన్నారు.

Date: 03/05/2023, Edition: Sangareddy, Page: 9
Source : https://epaper.sakshi.com/